బీసీల సంక్షేమంపై చర్చకు సిద్ధం

● ఎమ్మెల్సీ దాసోజు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రోహిత్ సవాల్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : బీసీ ఆత్మగౌరవ భవనాలు ఆయా కులాల ప్రజలందరికీ చెందిన సామాజిక ఆస్తులని, వాటిని కొందరు వ్యక్తులు, కుటుంబాల నియంత్రణలోకి వెళ్లకుండా చూడట మే జీవో నంబర్ 14 ప్రధాన ఉద్దేశమని ఖైరతా బాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ పేర్కొన్నారు. భవనాల నిర్వహణ, నియామకాల్లో పారదర్శకత తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుం టే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఉద్దేశపూర్వకంగా రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. గాంధీభవన్‌లో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు బీసీ సంఘాల పేరుతో ట్రస్టులు ఏర్పాటు చేసి, వాటి నిబంధనల్లో జీవితకాల ఆధిప త్యం, కుటుంబ వారసత్వానికి అవకాశం కల్పించారని రోహిత్ ఆరోపించారు. ఆత్మగౌరవ భవనాల నిర్వహణలో అందరికీ సమాన ప్రాతినిధ్యం ఉండాలని, అందుకోసమే అధికారుల పర్యవేక్షణలో బాధ్యతాయుతమైన విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలను ఎందుకు పూర్తి చేయ లేక పోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల సంక్షేమం, ఆత్మగౌరవ భవనాలు, కుల కార్పొరేషన్లు, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై దాసోజు శ్రవణ్‌తో ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. బీసీలందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

పాడికి గ్రాసం దెబ్బ

● పడిపోతున్న పాల ఉత్పత్తి! ● పశుగ్రాసం, దాణా ధరలకు రెక్కలు
● పశువులను అమ్ముకుంటున్న రైతులు ● రాష్ట్ర అవసరాలు 30 లక్షల లీటర్లు
● దిగుబడి 3 లక్షలే.. మిగిలిన వాటికి ఇతర రాష్ట్రాల దిగుమతులే ఆధారం



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఎల్‌నినో ప్రభావం వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమపైనా పడింది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో సాగుబడి గణనీయంగా తగ్గింది. దీంతో పశుగ్రాసం కొరత ఏర్పడి పాల ఉత్పత్తి భారీగా పడిపోయింది. నీరు, గ్రాసం, దాణా కొరత ఏర్పడి గతంలో 10 లీటర్ల పాలు ఇచ్చే గేదె 5 లీటర్లే ఇస్తున్నది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో నీళ్లే కాదు.. పాలు కూడా దొరకని పరిస్థితి నెలకొనే ప్రమా దం పొంచి ఉంది. వ్యవసాయ ప్రధానమైన తెలంగాణలో రోజు రోజుకు పశుపోషణ తగ్గిపోతు న్నట్టు గణంకాలు తెలుపుతు న్నాయి. గత ఐదేళ్లలో పశువుల సం ఖ్య గణనీయంగా తగ్గింది. ప్రస్తు తం రాష్ట్రంలో కేవలం 0.87 శాతం మంది రైతు కుటుంబాలే పాడి పశువులతో ఉపాధి పొందు తున్నా రు. వీరంతా కూడా పాతత రం రైతులే కావడం గమనార్హం. జెన్ జీ ఉత్సహం చూపించకపో వడంతో వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమ నానా టికి తగ్గు ముఖం పడుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం ఆవులు 30,69,524, ఎ గేదెలు 30,52,102, మేకలు 45,48,999 మాత్రమే ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు మూడు లక్షల లీటర్ల పాల ఉత్పత్తి మాత్రమే జరుగుతుంది. రాష్ట్ర అవసరాలకు 30 లక్షల లీటర్ల పాలు అవసరం కాగా, మిగతా 27 లక్షల లీటర్లను ప్రతిరోజు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాల డెయిరీల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

భగ్గుమంటున్న పశుగ్రాసం ధరలు

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబర్ వరకు ఆశించిన వర్షాలు లేవు. ఈ కారణంగా రాష్ట్రంలో 18 శాతం వరి సాగు తగ్గింది. దీనికితోడు గడ్డి, జొన్న సాగుకూ నీటి కొరత ఏర్పడింది. దీంతో పచ్చి, ఎండిగడ్డి కొరత ఏర్పడి పశువులకు మేత లేకుండాపోయింది. వరి సాగైన ప్రాంతాల్లో ఎండుగడ్డి ధరలు అమాంతం పెరిగిపోయాయి. గతంలో ఎండుగడ్డి కట్ట ధర రూ.50 ఉండగా, ప్రస్తుతం రూ.150కి చేరింది. ఇలా ట్రాక్టర్ గడ్డి ధర ఒకేసారి రూ.5 వేలు పెరిగి రైతులకు షాక్ ఇస్తున్నాయి. వీటికితోడు దాణా ధరలు ఆకాశానంటున్నాయి. తవుడు, మొక్కజొన్న పొడి, కంది, పెసలు, బొబ్బర్లు, మినుము, గోధుమల పొట్టు, జొన్న సొప్ప, పత్తిచెక్క, వేరు శనగ దాణా.. గతంలో కిలో రూ.20 ఉండగా, ఇప్పుడు రూ.60కి చేరింది. పత్తి చెక్కల మిశ్రమమైన పత్తికల్లు ధర 6 నెలల క్రితం రూ.1,400 ఉండగా ఇప్పుడు రూ.2000 లకు చేరింది. మరోవైపు నీటి ఎద్దడి కారణంగా పశుగ్రాసం కొరత ఏర్పడి రైతులకు పశుపోషణ కష్టంగా మారింది ఈ నేపథ్యంలో పశువులను సాదలేక రైతులు అమ్ముకుం టున్నారు. రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య చొరవ తీసుకు ని 100 శాతం సబ్సిడీతో దాణాను పంపిణీ చేయాలని పాడి రైతులు కోరుతున్నారు.

హైటెక్ సిటీలో దేశంలోనే తొలి
'డస్టర్ ఈ-టెక్ హైబ్రిడ్' కార్ ఆవిష్కరణ



హైదరాబాద్: ఆటోమొబైల్ దిగ్గజం రెనాల్ట్ ఇండియా, ప్రముఖ ఆటోమొబైల్ డీలర్ వీవీసీ ఆటో వరల్డ్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో వీవీసీ రెనాల్ట్ హైటెక్ సిటీ షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. శుక్రవారం ఈ అత్యాధునిక షోరూమ్‌లో దేశంలోనే మొట్టమొదటి 'రెనాల్ట్ డస్టర్ ఈటెక్ హైబ్రిడ్' కారును ఆవిష్కరించారు.

హైబ్రిడ్ వేరియంట్‌లో అద్భుతమైన 29 కిలోమీటర్ల మైలేజ్‌తో డస్టర్ ఈ-టెక్ హైబ్రిడ్ ఆటోమొబైల్ మార్కెట్‌లో విప్లవాత్మక మోడల్‌గా విపరీతంగా బ్రెండింగ్ అవుతోంది. ది కమ్‌బ్యాక్ బిగేన్స్ అనే నినాదంతో ఈ ఐకానిక్ ఎస్‌యూవీ భారత మార్కెట్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. హైదరాబాద్‌లోని కొండాపూర్ ఆర్టీఓ ఆఫీస్ పక్కన ఏర్పాటు చేసిన ఈ సరికొత్త మెగా షోరూమ్ ప్రారంభోత్సవంలో రెనాల్ట్ ఇండియా డైరెక్టర్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) ఫ్రాన్సిస్కో హిడాల్గో మార్క్వెజ్, రెనాల్ట్ ఇండియా డీలర్ డెవలప్మెంట్ హెడ్ దీపక్ రైనా , వీవీసీ సంస్థల చైర్మన్ వి. రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్ వి. విశాల్ తదితరులు పాల్గొన్నారు.

తెల్లబోయిన పత్తి ధర

● క్వింటాకు రూ.510 తగ్గుదల
● దిగుబడులు లేని ఆదిలాబాద్ మార్కెట్
● కొనుగోళ్లకు సీసీఐ రంగం సిద్ధం



ఉమ్మడి ఆదిలాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో: ఈసారి తెల్లబంగారం పత్తి దిగుబడి మొదటగా మార్కెట్‌లో కి వచ్చినపుడు అంచనాకు మించి ధర పలికగా, ఇప్పుడు కనీసమద్దతు ధర దగ్గరే ఆగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం ఆదిలాబాద్ మార్కెట్‌కు 9వేల క్వింటాళ్ల పత్తి దిగుబడులు రాగా, ప్రైవేటు వ్యాపారులు క్వింటాలు మద్దతు ధర రూ.8,740 చొప్పున కొనుగోలు చేశారు. పదిరోజుల్లోనే క్వింటాలుకు రూ.510 ధర తగ్గించడంపై రైతుల్లో ఆందోళన నెలకొన్నది. ఇతర జిల్లాలను పోలిస్తే ఆదిలాబాద్ మార్కెట్‌లోనే పత్తి ధర పడిపోతుందని రైతులు వాపోతున్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కనీస మద్దతు ధర రూ.8667 ధర ప్రకటించగా, ఇప్పటివరకు ఒక్క క్వింటాలు కూడా కొనుగోలు చేయలేదు. పత్తిలో 8శాతం తేమ ఉంటేనే కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ అధికారులు పేర్కొం టున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌కనుగుణంగా వ్యాపారులు తొలుత రంగంలోకి దిగి క్వింటాలు మద్దతు ధర వేలం పాటల ద్వారా రూ.9260 ధరగా నిర్ణయించి, కొనుగోళ్లు చేసిన సంగతి తెలిసిందే. కాగా, కాటన్ కార్పొరేషన్ ప్రభుత్వ రంగసంస్థ ఇప్పటివరకు పత్తి కొనుగోళ్లకు బోణీ కొట్టలేదు. ఆదిలాబాద్ జిల్లాలోని 11 మార్కెట్ యార్డుల్లో కొనుగోళ్లు జరుపుతామన్న అధికా రులు దిగుబడులు రాకపోవడంతో ఇప్పటికీ ఆదిలాబాద్‌బోథ్ కేంద్రంలోనే కొనుగోళ్లు ప్రారం భించి చేతులు దులుపుకున్నారు.

ఈసారి పత్తి కొనుగోళ్లు నామమాత్రమే: వ్యవసాయ మార్కెటింగ్ ఏడీ గజానన్

ఆదిలాబాద్ జిల్లాలో గత ఏడాది పత్తి మార్కెట్‌లో 15.50 లక్షల క్వింటాళ్ల కొనుగోళ్లు జరిపాం. గత ఏడాది దిగుబడి పెరుగడంతో రైతులు నష్టపోలేదు. ఈసారి మాత్రం ఎల్‌నినో ప్రభావంగా దిగుబడులు అమాంతం తగ్గాయి. పక్షం రోజుల్లో ఇప్పటివరకు 51వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోళ్లు జరిపాం. సీసీఐ కూడా నిబంధనల మేరకు పత్తి కొనుగోళ్లు జరిపేలా సన్నద్ధంగా ఉంది. ఈసారి ఆదిలాబాద్ మార్కెట్‌కు ఏడు నుండి 8 లక్షల క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ప్రైవేటు వ్యాపారుల సిండికేట్‌పై తమకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు.

కరవు పరిస్థితుల్లో పత్తి రైతును ఆదుకోవాలి : కొర్ర రవీందర్

ఈ సారి 20 ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తే సగటున ఎకరాకు 3 నుండి 4 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. మార్కెట్‌లో రోజురోజుకు పత్తి ధరలు తగ్గడంతో ఓవైపు దిగుబడి లేక, మరోవైపు ధర రాక తీవ్రంగా నష్టపోయాను. పంట సాగు కోసం చేసిన విత్తనాలు ఎరువుల మందుల ఖర్చు కూడా చేతికివచ్చే పరిస్థితి లేదు. ప్రైవేటు వ్యాపారులు సిండికేట్‌గా మారకుండా చర్యలుతీసుకోవాలి. పత్తిరైతుకు ప్రభుత్వం బోనస్ అందించాల్సిన అవసరముంది.

సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడిగా
సోమయప్ప స్వామి ఎన్నిక



హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడిగా సోమయప్ప స్వామి ఎన్నిక య్యారు. రాష్ట్రంలోని వివిధ మఠాలు, పీఠాలు, హిందూ సంప్రదాయాలకు చెందిన సాధు సంతులు, స్వామీజీల సమక్షంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం కాచిగూడలోని శాంబా బా మందిరంలో నిర్వహిం చిన సాధు సంతుల సమావేశంలో ఈ ఎన్నిక జరిగిం ది. విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ, హిందూ ధర్మం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, వాటిని సమర్థంగా పరిష్కరించేందుకు సాధు సంతులం తా ఐక్యంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని వివిధ మఠాలు, పీఠాలు, సంప్రదాయాల మధ్య సమన్వయాన్ని పెంపొందించి సాధు సంతుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా చంద్రమౌళీశ్వర స్వామి, అధ్యక్షుడిగా సోమయప్ప స్వామి, ఉపాధ్యక్షులుగా రఘోత్తమ స్వామి, వీర ధర్మరాజ స్వామి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శివానంద స్వామి, సహ కార్యదర్శిగా కృష్ణానంద బ్రహ్మచారి, కోశాధ్యక్షుడిగా మహాదేవ స్వామి, నిజ నిర్ధారణ కమిటీ సభ్యుడిగా కైవల్యానంద స్వామిని ఎంపిక చేశారు. ఇతర కమిటీ సభ్యులను కూడా నియమించారు.

ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో తాగునీటి సమస్య తీవ్రం కాకుండా ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలోని 565 మండలాల్లో ఆవాసాల వారీగా నీటి లభ్యతను అంచనా వేసి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదే సమయంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. శుక్రవారం సచివాల యం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణం, భూసేకరణ తదితర శాఖల పనితీరు, పథకాల పురోగతిని సీఎస్ సమీక్షించారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం రూ.120 కోట్లు కేటాయించినట్లు సంజయ్ జాజు వెల్లడించారు. ప్రతి జిల్లాలో కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ వారానికోసారి లేదా కనీసం 15 రోజులకు ఒకసారి సమావేశమై నీటి సరఫరా పరిస్థితిని సమీక్షిం చాలని ఆదేశించారు. 2027 మార్చి నెలాఖరుకు 11 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి ఆవాసంలోనూ ఉపాధి పనులు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఇటీవల తుఫాను ప్రభావంతో ఖమ్మం జిల్లాలో చోటు చేసుకున్న ప్రమాద సమయంలో కలెక్టర్ సకాలంలో స్పందించి ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని రక్షించేందుకు తీసుకున్న చర్యలను సీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు లో కలెక్టర్లు చూపుతున్న చొరవను ప్రశంసించారు.

ఐపీఈ డైరెక్టర్‌గా
ప్రొఫెసర్ లింబాద్రి బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్,ఆంధ్రప్రభ : ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (ఐపీఈ) హైదరాబాద్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి (టీజీసీహెచ్ఈ) చైర్మన్‌గా, తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, ఉస్మానియా విశ్వవిద్యాల యంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సీనియర్ ప్రొఫెసర్‌గా ఆయన సేవలందించారు. ఆయనకున్న విస్తృత విద్యా, పరిపాలనా అనుభవంతో సంస్థలో విద్యా ప్రమాణాలు, పరిశోధన కార్యక్రమాలు, సంస్థాగత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఐపీఈ ఆశాభావం వ్యక్తం చేసింది.

దీపావళి వేళ ప్రధాని మోడీని కలిసిన సూర్యకుమార్ కుటుంబం

చిన్నారులతో ఆప్యాయంగా గడిపిన ప్రధాని

న్యూఢిల్లీ: భారత టీ20 మాజీ కెప్టెన్, స్టార్ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ శుక్రవారం తన కుటుంబ స భ్యులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీని న్యూఢి ల్లీలో మర్యా దపూర్వకంగా కలిశారు. దీపావళి పర్వ దినాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ సూర్య కుమార్ యాదవ్ కుమారుడిని ఒడి లోకి ఎత్తుకుని ప్రేమగా ముద్దాడారు. అలాగే ఆయన కుమార్తెతో సరదాగా ముచ్చటిస్తూ కొంతసేపు ఆడు కున్నారు. ఈ ఆప్యాయ దృశ్యాలు అందరినీ ఆకట్టుక ున్నాయి. ఈ సమావేశంలో సూర్యకుమార్ యాదవ్, 2026 ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ లో భారత్ విజేతగా నిలి చిన సందర్భంగా అందుకున్న స్వర్ణ పతకాన్ని ధరించి వచ్చారు. ఆ పతకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ చేతిలోకి తీసుకుని పరిశీ లించడం విశేషంగా నిలిచింది.

కాకతీయ సిమెంట్ షుగర్ మరియు ఇండస్ట్రీస్ లిమిటెడ్

1-10-140/1, గురుకృప, అశోక్‌నగర్, హైదరాబాద్-500020.
సిఐఎన్: ఎల్26942టిజి1979పిఎల్‌సి002485 వెబ్‌సైట్ : www.kakatiyacements.com

30-09-2026 తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షలలో)

క్ర సం	వివరములు	ముగిసిన త్రైమాసికం 30.09.2026 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2026 (ఆడిట్ చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2025 (ఆడిట్ చేయనివి)	ముగిసిన 6 నెలల కాలం 30.09.2026 (ఆడిట్ చేయనివి)	ముగిసిన 6 నెలల కాలం 30.09.2025 (ఆడిట్ చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2026 (ఆడిట్ చేసినవి)
1.	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం)	2288.68	1795.46	2540.57	4084.13	5096.54	7886.15
2.	నికర లాభం /(నష్టం) కాలానికి (పన్ను, మినహాయించదగిన మరియు /లేదా అసాధారణ వస్తువులకు ముందు)	(321.99)	(623.54)	(402.88)	(945.51)	(724.43)	(1690.71)
3.	నికర లాభం /(నష్టం) పన్ను ముందు కాలానికి (మినహాయింపదగిన మరియు /లేదా అసాధారణ వస్తువులకు తరువాత)	(321.99)	(623.54)	(1140.18)	(945.51)	(1461.73)	(2428.02)
4.	పన్ను తరువాత కాలానికి నికర లాభం (అసాధారణ వస్తువుల తరువాత)	(311.37)	(636.92)	(1148.64)	(948.28)	(1470.92)	(2405.67)
5.	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (కాలానికి లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది)	(311.37)	(636.92)	(1148.64)	(948.28)	(1470.92)	(2400.00)
6.	ఈక్విటీ వాటా మూలధనం	777.39	777.39	777.39	777.39	777.39	777.39
7.	రిజర్వులు (గత సంవత్సరం ఆస్తి అప్పుల పట్టికలో చూపిన విధంగా రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)	--	--	--	--	--	17492.41
8.	ప్రతి వాటా ఆర్జనలు (రూ10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు ఆపివేసిన కార్యకలాపాల కొరకు)						
	1. బేసిక్ / డైల్యూటెడ్	(4.01)	(8.19)	(14.78)	(12.20)	(18.92)	(30.95)

సూచనలు :-
1.పై ఫలితాలు 06.11.2026న జరిగిన సంబంధిత సమావేశాలలో ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47 (1) (బి)కు అనుగుణంగా ఈ ఆర్థిక ఫలితాలు ప్రచురించబడినవి.
3.సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ తో దాఖలు చేయబడిన 30.09.2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. 30.09.2026తో ముగిసిన పరు త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా జిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ (www.nseindia.com) వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.kakatiyacements.com) వద్ద అందుబాటులో ఉన్నవి.

కాకతీయ సిమెంట్ షుగర్ & ఇండస్ట్రీస్ లిమిటెడ్
సం/-
పి.వీరయ్య
చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్

స్థలం : హైదరాబాద్
తేది : 06-11-2026
ఫలితాలు వీక్షించుటకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

KRISHNA GVK
క్రిష్ణా జివికె లగ్జరీ హోటల్స్ లిమిటెడ్

CIN : L40109TG1995PLC019349
నమోదిత కార్యాలయం: తాజ్ క్రిష్ణా, రోడ్డు నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034, తెలంగాణా, ఇండియా.

ప్రకటన

ఇందుమూలముగా తెలిజేయునది ఏమనగా 09 సెప్టెంబర్, 2026న జరిగిన కంపెనీ యొక్క 31వ వార్షిక సర్వసభ్య సమావేశం వద్ద సభ్యుల ఆమోదమునకు అనుగుణంగా మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు దరఖాస్తు చేసినందున, కంపెనీ యొక్క పేరును 30 అక్టోబర్, 2026 నుండి వర్తించు విధంగా **"తాజ్ జివికె హోటల్స్ మరియు రిసార్ట్స్ లిమిటెడ్"** నుండి **"క్రిష్ణా జివికె లగ్జరీ హోటల్స్ లిమిటెడ్"** గా మార్చడం జరిగింది మరియు కంపెనీ వారు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుండి తాజా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ స్వీకరించారు.
ఇందుమూలముగా తదుపరి తెలియజేయునది ఏమనగా కంపెనీ ద్వారా లేదా తో చేసిన అన్ని లావాదేవీలు వర్తిస్తాయి మరియు కంపెనీ యొక్క పేరు మార్పు వలన అట్టి లావాదేవీల స్వభావం ఏదైనప్పటికీ ఎలాంటి ప్రభావం ఉండదు.
సదరు నోటీసులో ఉన్న సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ https: మరియు స్టాక్ ఎక్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ (BSE:www.bseindia.com మరియు NSE:www.nseindia.com) వద్ద కూడా అందుబాటులో కలవు.

క్రిష్ణా జివికె లగ్జరీ హోటల్స్ లిమిటెడ్ కొరకు
సం/- జె.శ్రీనివాస మూర్తి
సిఎఫ్ఓ & కంపెనీ సెక్రటరీ
M.No.FCS-4460

ప్రదేశం : హైదరాబాద్
తేది : 06-11-2026

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్

Coromandel నమోదిత కార్యాలయం: "కోరమాండల్ హౌస్", 1-2-10, సర్దార్ పటేల్ రోడ్డు, సికింద్రాబాద్-500 003. murugappa
CIN : L24120TG1961PLC000892 టెలి నెం :040-2784 2034/2784/7212 ఫ్యాక్స్ :040-2784 4117
Email id : investorsgrievance@coromandel.murugappa.com, Website: www.coromandel.biz

30,సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధసంవత్సరం కొరకు
కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (₹ కోట్లలో)

వివరములు	30 సెప్టెంబర్ 2026 తో ముగిసిన త్రైమాసికం కొరకు	30 సెప్టెంబర్ 2025 తో ముగిసిన త్రైమాసికం కొరకు	30 సెప్టెంబర్ 2026 తో ముగిసిన అర్ధ సంవత్సరం కొరకు	30 సెప్టెంబర్ 2025 తో ముగిసిన అర్ధ సంవత్సరం కొరకు	31 మార్చి 2026 తో ముగిసిన సంవత్సరం కొరకు
మొత్తం ఆదాయం	10,348.39	9,770.61	18,562.97	16,896.65	31,827.45
లాభం కాలానికి (పన్నుకు ముందు)	706.35	1,059.45	1,220.03	1,736.73	2,617.14
నికర లాభం కాలానికి పన్ను తరువాత	523.37	793.44	904.93	1,295.03	1,898.14
నికర లాభం కాలానికి పన్నులు మరియు మైనార్టీ వడ్డీ తరువాత	534.17	805.33	914.99	1,310.34	1,956.15
మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (లాభం పన్ను తరువాత మరియు ఇతర సమగ్ర ఆదాయం / నష్టం పన్ను తరువాత చేరి ఉన్నది)	530.42	821.01	900.16	1,321.62	1,972.11
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖవిలువ ₹1/- ప్రతి వాటాకు)	29.51	29.49	29.51	29.49	29.50
రిజర్వులు , (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) బ్యాలెన్స్ షీటులో చూపిన విధముగా					12,528.39
ప్రతి వాటాకు ఆర్జనలు (₹1/- చొప్పున) (కాలానికి - వార్షికం కానివి)					
- బేసిక్ (₹)	18.14	27.34	31.07	44.49	66.41
- డైల్యూటెడ్ (₹)	18.12	27.30	31.04	44.42	66.31

గమనిక :
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌లతో దాఖలైన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజ్‌ల వెబ్‌సైట్‌లు (www.nseindia.com మరియు www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.coromandel.biz) పై అందుబాటులో కలదు.
2. స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాలపై అదనపు సమాచారం బిగువ విధముగా ఉన్నది.

(₹ కోట్లలో)

వివరములు	30 సెప్టెంబర్ 2026 తో ముగిసిన త్రైమాసికం కొరకు	30 సెప్టెంబర్ 2025 తో ముగిసిన త్రైమాసికం కొరకు	30 సెప్టెంబర్ 2026 తో ముగిసిన అర్ధ సంవత్సరం కొరకు	30 సెప్టెంబర్ 2025 తో ముగిసిన అర్ధ సంవత్సరం కొరకు	31 మార్చి 2026 తో ముగిసిన సంవత్సరం కొరకు
మొత్తం ఆదాయం	9,987.18	9,513.26	17,779.49	16,596.18	30,881.51
కాలానికి లాభం (పన్నుకు ముందు)	736.89	1,092.03	1,242.23	1,776.57	2,742.88
పన్ను తరువాత లాభం	548.17	816.33	925.13	1,324.56	2,008.58

ప్రదేశం : చెన్నై
తేది : 06 నవంబర్ 2026

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు కొరకు
సం/- శంకర సుబ్రమణ్యన్ ఎస్.
మేనేజింగ్ డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

Rise above the surface

Gain deeper insight into markets and business through expert commentary, analysis, and informed expert opinion in Business Standard. Featuring some of the most respected voices, including *Shyam Saran, A K Bhattacharya, Amita Batra, M S Sriram, K P Krishnan, Rajeshwari Sengupta, Tamal Bandyopadhyay, and more.*

Business Standard
Insight Out

To book your copy, SMS **reachbs** to **57575** or email **order@bsmail.in**

businessstandard bsindia business.standard business-standard.com

USHAKIRAN FINANCE LIMITED

CIN : L65923TG1986PLC006294
Regd.Office : 405, Raghava Ratna Towers, Chirag Ali Lane, Hyderabad - 500001. Tel No. : 040 - 23201073
Website : www.uflfinance.com, Email : ushakiranfinance@yahoo.co.in

Extract of Unaudited Financial Results for the Quarter and Half year ended 30th September, 2026

(Rs. in Lakhs)

Sl. No.	PARTICULARS	Quarter ended			Half Year ended		Year ended
		30.09.2026 Unaudited	30.06.2026 Unaudited	30.09.2025 Unaudited	30.09.2026 Unaudited	30.09.2025 Unaudited	31.03.2026 Audited
1	Total Income from operations	7.56	20.00	10.75	27.56	28.60	47.23
2	Net Profit/(Loss) for the period (before tax and Exceptional items)	2.40	10.40	1.18	12.80	10.10	1.70
3	Net Profit/(Loss) for the period before tax (after Exceptional items)	2.40	10.40	1.18	12.80	10.10	1.70
4	Net Profit/(Loss) for the period after tax (after Exceptional items)	2.29	8.47	(4.96)	10.76	2.21	(4.36)
5	Total Comprehensive Income for the period (Comprising / Profit (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax))	(16.26)	128.48	(190.04)	112.22	108.38	(298.78)
6	Paid up Equity Share Capital (Face Value Rs.10/- each)	254.45	254.45	254.45	254.45	254.45	254.45
7	Other Equity (excluding Revaluation Reserve)	-	-	-	-	-	1,076.87
8	Earnings Per Share (Rs.10/- each) Basic and Diluted (in Rs.)	0.09	0.33	(0.19)	0.42	0.09	(0.17)

Notes :

1 The above is an extract of the detailed format of the Unaudited Financial Results for the Quarter and Half year ended 30.09.2026, filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Unaudited Financial Results are available on the Stock Exchange website (www.bseindia.com) and also on the company's website at (www.uflfinance.com). The same can be accessed by scanning the QR code provided below.

2 The above financial results have been reviewed and recommended by the Audit Committee and approved by the Board of Directors at their respective meeting(s) held on 06.11.2026

Place : Hyderabad
Date : 06-11-2026

By Order of the Board
For USHAKIRAN FINANCE LIMITED
Sd/-
(T.R.SEKHAR)
DIRECTOR
DIN:02943146

SIGACHI LABORATORIES LIMITED

CIN : L24230TG1994PLC018786
REGD.OFFICE : S.No : 530 & 534, Bonthapally - 502 313.
Gummadidala Mandal, Sangareddy District, Telangana.
Tel No. : 040 - 23204230 / 23204273, Website:www.slllab.com
Email : sigachilaboratories@yahoo.co.in

Extract of Unaudited Financial Results for the Quarter and Half Year Ended 30th September, 2026

(Rs. in Lakhs)

Sl. No.	PARTICULARS	Quarter ended			Half Year ended		Year ended
		30.09.2026 Unaudited	30.06.2026 Unaudited	30.09.2025 Unaudited	30.09.2026 Unaudited	30.09.2025 Unaudited	31.03.2026 Audited
1	Total Income from operations	78.37	155.11	45.00	208.37	194.47	400.48
2	Net Profit/(Loss) for the period (before tax, Exceptional items)	30.91	133.3	24.29	164.21	153.60	180.90
3	Net Profit/(Loss) for the period before tax (after Exceptional items)	30.91	133.3	24.29	164.21	153.60	180.90
4	Net Profit/(Loss) for the period after tax (after Exceptional items)	20.61	109.85	18.12	130.46	127.12	133.97
5	Total Comprehensive Income for the period (Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax))	106.16	282.32	(5.63)	388.48	280.05	155.62
6	Paidup Equity Share Capital (Face Value of Rs.10/- each)	675.31	675.31	675.31	675.31	675.31	675.31
7	Other Equity (excluding Revaluation Reserves)	-	-	-	-	-	3357.28
8	Earnings Per Share (Rs.10/- each) (for continuing and discontinued operations) Basic and Diluted (in Rs.)	0.31	1.63	0.27	1.93	1.88	1.98

Notes :

1 The above is an extract of the detailed format of the Unaudited Financial Results for the Quarter and Half year ended 30.09.2026, filed with the Stock Exchange, Metropolitan Stock Exchange of India Limited, under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the above unaudited Financial Results are available on the Stock Exchange website (www.msei.in) and also on the company's website at (www.slllab.com). The same can be accessed by scanning the QR code provided below.

2 The above unaudited financial results have been reviewed and recommended by the Audit Committee and approved by the Board of Directors at their respective meeting(s) held on 6th November, 2026.

Place : Hyderabad
Date : 06-11-2026

By Order of the Board
for Sigachi Laboratories Limited
Sd/- T.R.Sekhar
Executive Director
DIN:02943146

BEFORE THE HON'BLE NATIONAL COMPANY LAW TRIBUNAL HYDERABAD BENCH - I
IN THE MATTER OF M/s. BEML MIDWEST LIMITED & ORS.
(CIN: U13204AP2007PLC053653)
IA(IBC).No.1028 of 2026
IN
IA(IBC).No.751 of 2025
IN
COMPANY PETITION No. 237/9/HDB/2020

Between:
Ms. Padma Priyanka Vangala, Liquidator ....Applicant

-And -

M/s. BEML Midwest Limited & others ....Respondents

To

17. M/s. Midwest Limited(Earlier M/s.Midwest Granite Private Limited) 8-2, 684/3/25 and 26, Road No. 12, Kaushik Society, Bhavani Nagar, Banjara Hills, Hyderabad, Telangana 500034 ....Respondent No.17

19. Mr. C Anki Reddy Nominee Director of M/s. Midwest Granite Private Limited, Flat No 406, Sai Spurthy Enclave, Venktagiri, Yousufguda, Hyderabad - 500 045. ....Respondent No.19

29. M/s. Krishnapatnam Shipping 1st floor, 48-9-17, Dwaraka Nargar, Vishakapatnam -530016, A.P. ....Respondent No.29

30. M/s. Krishnapatnam Port Co Pvt Ltd 1st floor, 48-9-17, Dwaraka Nargar, Vishakapatnam-530016, A.P. ....Respondent No.30

32. M/s. Navayauga Exports 1259, Lakshmi Towers, Road No 36, Jubilee Hills, Hyderabad-500033 ...Respondent No.32

37. M/s. KyoriOremin Private Limited. D Block, 105, 2nd floor, Surya Towers, Sardar Patel Road, Secunderabad ...Respondent No.37

PUBLICATION OF NOTICE

Notice may be taken that a Petition bearing IA(IBC).No.1028 of 2026 in IA(IBC).No. 751/2025 in CP(IB).No.237/9/HDB/2020 was filed before the Hon'ble National Company Law Tribunal, Hyderabad Bench-I, under the provisions of IBC, 2016, which came up for hearing on 05.10.2026 and the Hon'ble National Company Law Tribunal has directed the Applicant to issue paper publication both in English and Vernacular languages intimating the next date of hearing, accordingly it is informed that the above referred matter is now posted to 30.11.2026. You are therefore directed to appear before the Hon'ble National Company Law Tribunal, Hyderabad Bench-I, on 30.11.2026 either in person or through your Counsel, failing which the matter will be decided in your absence, as per law.

Sd/- **G.BHUPESH**
COUNSEL FOR THE APPLICANT/LIQUIDATOR
Flat No.403, A Block, Tuscany Apartments, Kamalapuri Colony, Phase II, Srinagar Colony, Hyderabad - 500073.
Dated this 6th day of November, 2026.

PEETI SECURITIES LIMITED

D. No:7-3-81/1, Old Kurnool Road, Kattedan, HYDERABAD-500077

UN-AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30TH SEPTEMBER 2026 (RS. IN LAKHS)

Sr. No.	PARTICULARS	Quarter ended 30-09-2026 Un-Audited	Half Year ended 30-09-2026 Un-Audited	Quarter ended 30-09-2025 Un-Audited
1	Total income from operations (net)	463.24	923.32	487.25
2	Net Profit / (Loss) for the period (before tax, exceptional and/or Extraordinary items)	29.77	58.65	4.29
3	Net Profit / (Loss) for the period before tax (after exceptional and/or Extraordinary items)	29.77	58.65	4.29
4	Net Profit / (Loss) for the period after tax (after exceptional and/or Extraordinary items)	7.73	14.79	2.73
5	Total comprehensive income for the period [comprising profit / (loss) for the period (after tax) and other comprehensive income (after tax)]	(0.79)	95.22	(66.76)
6	Equity Share Capital	375.04	375.04	375.04
7	Other Equity (excluding Revaluation Reserve as shown in the balance sheet of previous year)	875.44	875.44	809.02
8	Earnings per share (before extraordinary items) (of Rs. 10/- each)			
	(a) Basic	0.59	1.17	0.04
	(b) Diluted	0.59	1.17	0.04

Note:

1. The above financials results were reviewed and recommended by the Audit Committee and approved by the Board of Directors of the Company at their meeting held on Friday 06th November, 2026
2. The full format of the Quarterly / Annual Financial Results are available on the Stock Exchange website. i.e. BSE Limited at www.bseindia.com.

Place : Hyderabad
Date : 06-11-2026

for Peeti Securities Limited
Sd/-
Rajesh Pitty
Whole time Director

13908, 13909, 13911, 13912, 13922, 13925, 13927, 13928, 13934, 13939, 13940, 13946, 13948, 13949, 13954, 13956, 13957.

Ranga Reddy:

Venue: KUKATPALLY MAIN ROAD: Kosamattam Finance Ltd. Branch: Kukatpally Main Road, Shop No-F3, H. No. 5-1-100 Maheshwar Complex, Kukatpally Main Road, Kukatpally, Hyderabad, Telangana-500072 **Ph.No.: 040-23064479 Date & Time: 26.11.2026 (Time: 3.00 PM)**

KPHB (Kukatpally): 5781, 5795, 5798, 5848, 5874, 5875, 5615, 5645, 5696, 5709, 5713, 5720, 5721, 5734, 5736, 5752, 5758, 5760, 5761, 5762, 5763, 5771, 5772, 5428, 5429, 5437, 5438, 5448, 5475, 5536, 5538, 5541, 5306, 5401, 5406, 4413, 4519, 4641, 4953. **Kukatpally Main Road:** 3435, 2629, 2648, 3014, 3314, 3336, 3337, 3338, 3339, 3340, 3341, 3342, 3343, 3344, 3345, 3361, 3363, 3364, 3365, 3366, 3367, 3368, 3369, 3370, 3371. **Pipeline Road:** 3575, 3589, 3593, 3601, 3602, 3620, 3622, 3666, 3419, 3422, 3429, 3455, 3482, 3483, 3507, 3515, 3550.

Persons wishing to participate in the above auction shall comply with the following:

1. Submit Know Your Customer (KYC) documents to the satisfaction of the company:
2. Submit an Earnest Money Deposit of Rs.1,00,000 (One Lakh Rupees Only) by way of RTGS/Neft/drawn on Kosamattam Finance Limited. The same shall be returned to the unsuccessful bidders on the same day.
3. Allowing participation in the auction and acceptance of bids shall be at the sole discretion of the Company. For further details and terms & conditions please contact us on 040-27967008 during office hours on or before **25.11.2026.**

Authorised Officer
Kosamattam Finance Ltd

SBI STATE BANK OF INDIA

RACPC, TENALI, P.B.No.17, Kothapet, Tenali, Guntur District, Andhra Pradesh-522201.

DEMAND NOTICE

(Notice Under Section 13(2) of Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002)

(I) Borrower Address : Mr. Shaik Kareemullah, S/o Bayazeed Vali, D. No.1-112, Pidaparru (V), Kollipara (M), Guntur District, Andhra Pradesh-522304. **Also at:** D. No.10-37-9, Plot No.LIG-B-323, Chenchupet, Tenali, Guntur District, Andhra Pradesh-522202.

(II) Total Due Amount : Rs.51,44,841/- (Rupees Fifty One Lakhs Forty Four Thousand Eight Hundred and Forty One Only) as on 04.11.2026. You are also liable to pay future interest at the contractual rate on the aforesaid amount together with incidential expenses, costs, charges etc.,

(III) Date of Demand Notice: 04.11.2026 Date of NPA: 03.11.2026

DESCRIPTION OF THE IMMOVABLE PROPERTY

Property in the name of Mr. Shaik Kareemullah, S/o Bayazeed Vali Vide Regd. Sale Deed No. 5520/2023, Dated: 30-09-2023:

All that part and parcel of the property consisting of Guntur District, Tenali Sub - District, Tenali Municipal, Tenali Town 1st Ward, 1st Block, T.S. No.3/1, T.S.No.3/2 Plot No. L.I.G-B-323 an extent of 159-72 Sq. yards of house site, therein R. C. C. Ground Floor, First Floor Building bearing Door No.10-37-9. **Boundaries: East:** Site belongs to Plot No.L.I.G-B-323 - 57-06 Feet, **South:** Ft.30-0 wide Road - 25-00 Feet, **West:** Site belongs to Plot No.L.I.G-B-324 & Plot No.L.I.G-B-325 - 57-06 Feet, **North:** Site belongs to Plot No.L.I.G-B-301 - 25-00 Feet.

In between these four boundaries an extent of 159-72 Sq. Yards or 133-55 Sq. Mts. of house site therein 1187 Sq. Ft. of R. C. C. Ground Floor and 1187 Sq. Ft. of R. C. C. First Floor Building bearing Door No.10-37-9 and with all amenities and with all easement rights. This Property Assessment No.10280 18856.

The Borrower(s)/Guarantor(s) mentioned above have availed Loan / Credit facilities from **State Bank of India.** The Loan/Credit facility has been secured by mortgage of property and asset as mentioned above. As the Borrower(s) / Guarantor(s) have failed to adhere to the Terms and Conditions of sanction, the account became irregular and was classified as **NPA** as per RBI guidelines. The Bank intends to enforce the following securities mortgaged by you and issued Demand Notice Under Regd. Post with Ack. Due which were returned / without proper signatures of the Borrower. Hence this publication issued. Hereby the Borrower(s) / Guarantor(s) are called upon to pay the amount mentioned above with contract rate of interest, costs, charges etc., thereon within 60 days from the date of publication, failing which the undersigned will be constrained to initiate action under the said Act to realize the Bank's dues.

Date : 04.11.2026 **Sd/- Authorised Officer**
Place : Tenali **State Bank of India**

KRISHNA GVK

KRISHNA GVK LUXURY HOTELS LIMITED

CIN: L40109TG1995PLC019349

Regd Office: Taj Krishna, Road No.1, Banjara Hills, Hyderabad – 500034, Telangana, India

NOTICE

Notice is hereby given that pursuant to approval of Members at the 31st Annual General Meeting of the company held on 9th September, 2026 and application made to the Ministry of Corporate Affairs, the name of the Company has been changed from **"TAJ GVK HOTELS AND RESORTS LIMITED"** to **"KRISHNA GVK LUXURY HOTELS LIMITED"** with effect from 30th October, 2026 and the Company has received fresh certificate of Incorporation from the Ministry of Corporate Affairs.

It is also hereby informed that all the transactions made by or with the Company holds good and the change of name of the Company shall not have effect of whatsoever nature of the such transactions.

The information contained in this notice is also available on Company's website at https: and Stock Exchanges website (BSE:www.bseindia.com and NSE: www.nseindia.com)

For **KRISHNA GVK LUXURY HOTELS LIMITED**
Sd/-
J SRINIVASA MURTHY
CFO & Company Secretary
M.NO.FCS-4460

Place: Hyderabad
Date: 06.11.2026